# అన్నార్తుల ఆకలి తీర్చడం మహా పుణ్యం

● ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్‌యాదవ్



ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్‌యాదవ్‌ను కలిసి శుభాకాంక్షలు తెలుపుతున్న పార్టీ నాయకులు



మిత భోజన శిబిరాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే తలసాని

బేగంపేట్/ అమీర్‌పేట్ ఏప్రిల్ 1: సనత్‌నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్‌కు శుభాకాంక్షలు వెల్లువెత్తాయి. మంగళవారం వెస్ట్‌మారేడ్ పల్లిలోని కార్యాలయం వద్ద ఎమ్మెల్యే తలసానిని సనత్‌నగర్ నియోజకవర్గంలోని హిందువులు, ముస్లింలు పెద్ద సంఖ్యలో కలిసి సత్కరించి ఉగాది శుభాకాంక్షలు తెలిపారు. బన్సీలాల్ పేటకు చెందిన అబ్బాస్ అం దజేసిన షీర్‌కుర్మాను ఎమ్మెల్యే తలసాని సేవించారు. తనను కలిసిన వారికి ఎమ్మెల్యే ఉగాది, రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. బన్సీలాల్‌పేట కార్పొరేటర్ కుర్మ హేమలత, ముస్లిం నాయకులు రజాక్, అబ్బాస్, జావీ ద్, షరీఫ్, జహంగీర్, జమీర్, వసీం, ఇబ్రహీం, బెంగాలీ సమాజ్ ప్రతినిధులు పబ్బా ప్రకాశ్, అబ్బుల్, మోహిదుల్, బాపి, బన్సీలాల్ పేట డివిజన్ బీఆర్‌ఎస్ అధ్యక్షుడు వెంకటేషన్ రాజు, నాయకులు లక్ష్మీపతి, బలరాం, కుమార్ యాదవ్, అరుణ్‌గౌడ్, నాగభూషణం ఉన్నారు.

● అన్నార్తుల ఆకలి తీర్చడం మహా పుణ్యమని సనత్‌నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్‌యాదవ్ అన్నారు. ఎస్సార్‌నగర్ లోని శ్రీ శ్రీనివాస సమాజసేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉచిత మధ్యా హ్న మిత భోజన శిబిరాన్ని ఎమ్మెల్యే తలసాని మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా తలసాని మా ట్లాడుతూ ఐఆర్‌ఎస్ అధికారిగా పదవీ విరమణ పొం దిన తరువాత సమాజం పట్ల తన బాధ్యతలను కొనసాగిస్తున్న డి. పార్థసారథి అభినందనీయులన్నారు. 15 సంవత్సరాలుగా ఎస్సార్‌నగర్‌లో కొనసాగుతున్న మ ధ్యాహ్న మిత భోజన ఉచిత శిబిరాన్ని నిర్వహిస్తూ, ఎనిమిది పదులు దాటుతున్న వయసులో కూడా సామాజిక బాధ్యతల నిర్వహణలో ఇప్పటికీ ఉత్సాహంగా ఉండటం ఇక్కడి వయోధికుల్లోనే చూస్తున్నామన్నారు. సమాజం పట్ల తమ వంతు బాధ్యతను నిర్వహిస్తున్న సమయంలో, తమ వయోభారాన్ని కూడా పరిగణలోకి తీసుకోవాలని ట్రస్టు ప్రతినిధులకు ఎమ్మెల్యే తలసాని సూచించారు. నేటి నుంచి జూన్ రెండవ తేదీ వరకు నిరాటంకంగా కొనసాగనున్న ఉచిత మధ్యాహ్న మిత భోజనం శిబిరానికి దాతలు ముందుకు వచ్చి తమ వంతు తోడ్పాటు అందిస్తుండటం అభినందనీయమన్నారు. మాజీ కార్పొరేటర్ ఎన్. శేషు కుమారి, సనత్ నగర్ బీఆర్‌ఎస్ అధ్యక్షుడు కొలను బాల్‌రెడ్డి, నాయకులు అశోక్ యాదవ్ కరుణాకర్‌రెడ్డి, దాడి ప్రవీణ్ రెడ్డి, బీఆర్ నారాయణ రాజు, నరసింహ, శ్రీ శ్రీనివాస సమాజ సేవా ట్రస్ట్ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## దేశవ్యాప్తంగా కుల గణన చేపట్టాలి

చిక్కడపల్లి, ఏప్రిల్ 1: దేశవ్యాప్తంగా కుల గణన చేపట్టాలని వడ్డెర సంఘం లక్ష్యసాధన రాష్ట్ర అధ్యక్షుడు జరిపేటి సత్యనారాయణ రాజు, వడ్డెర సంఘం తెలంగాణ (గన్ను దెబ్బ) రాష్ట్ర అధ్యక్షుడు ఎత్తరి అంతయ్య డిమాండ్ చేశారు. మంగళవారం ఉదయం చిక్కడపల్లిలో వారు మాట్లాడుతూ.. 42 శాతం రిజర్వేషన్ రాష్ట్రంలో అమలు చేయడం జరిగిందని కేంద్రంలో కూడా త్వరగా అమలు చేయాలని డిమాండ్ చేస్తూ నేడు ఢిల్లీలో నిర్వహిస్తున్న పోరుగర్జనకు పెద్ద ఎత్తున వడ్డెరసంఘం నాయకులు, కార్యకర్తలు వందలాదిగా ఢిల్లీకి చేరుకోవడం జరిగిందని తెలిపారు. దేశవ్యాప్తంగా కుల గణన జరగాలని జంతర్ మంతర్ దగ్గర ధర్నాలో పాల్గొనడానికి అఖిల పక్షం నేతలు హాజరుకానున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘం ముఖ్య సలహాదారు డాక్టర్ ఓర్సు కృష్ణయ్య, నగర అధ్యక్షుడు మక్కాలి వెంకటేశ్, వల్లపు లక్ష్మీనారాయణ, శివరాత్రి అంజయ్య, పల్లపు గణేశ్ , అనంతరావు, మోహన్‌కుమార్, శాంతకుమార్, వెంకట కృష్ణ, బాలరాజు, బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## సర్కిల్ ఉప కమిషనర్ సమ్మయ్య బదిలీ

● అధికారులను కట్టడి చేయడంలో వైఫల్యమే కారణమా?

బేగంపేట్, ఏప్రిల్ 1 : బేగంపేట్ సర్కిల్ ఉప కమిషనర్‌గా విధులు నిర్వహించిన సమ్మయ్య ఖైరతాబాద్ సర్కిల్ ఉప కమిషనర్గా బదిలీ అయ్యారు. జీహెచ్‌ఎంసీ కమిషనర్ మార్చి 30వ తేదీన ఉత్తర్వులు జారీ చేశారు. ప్రస్తుతం బేగంపేట్ సర్కిల్ ఉప కమిషనరును ఇంకా కేటాయించాల్సి ఉంది. బదిలీకి కారణం అధిక ఫిర్యాధులు, అధికారులను కట్టడి చేయడంలో వైఫల్యమేనా..!అని అనుకుంటున్నారు. ఇటీవల బేగంపేట్ సర్కిల్ పరిధిలో అనేక రకాల ఫిర్యాధులు వస్తున్నట్లు తెలిసింది. అయితే డిప్యూటీ కమిషనర్ పరిధిలో ట్యాక్స్, టౌన్ప్లానింగగ్, హార్టికల్చర్, ఇంజినీరింగ్, యూసీడీ, క్వాలిటీ కంట్రోల్, మెడికల్, శానిటేషన్, పట్ట ప్రణాళిక తదితర శాఖలు కొనసాగుతుంటాయి. డీసీ స్థాయి అధికారి సర్కిల్ పరిధిలో ఈ విభాగాల అధికారులను, సిబ్బందిని మానిటరింగ్ చేయాల్సి ఉంటుంది. కాగా ఇటీవల టౌన్ ప్లానింగ్ విభాగం, ట్యాక్స్ విభాగం అధికారులు చేస్తున్న తీరుతో అనేక ఫిర్యాదులు వచ్చినట్లు సిబ్బందే గుస గుసలాడుకుంటున్నారు. ఉప కమిషనర్ సమ్మయ్య బాధ్యతలు తీసుకున్నప్పటి నుంచి ఏ అభివృద్ధి కార్యక్రమం ముందుకు వెళ్లడం లేదనే విమర్శలు కూడా లేకపోలేదు. ఇటీవల టౌన్ప్లానింగ్ అధికారులు, చైర్మెన్లపై ఉన్నతాధికారుల వరకు ఫిర్యాదులు అందాయి. కిందిస్థాయి సి బ్బంది చేస్తున్న అక్రమాలను డీసీ స్థాయిలో ఉండి కూడా కట్టడి చేయలేక పోతున్నారనే విమర్శలు కూడా అధికమయ్యాయి. దీంతో పాటు మార్చి 25వ తేదీన సికింద్రాబాద్ జోనల్ స్థాయి సమావేశాన్ని ఉప కమిషనర్లతో పాటు వివిధ విభాగాల చెందిన ఉన్నతాధికారులు, కింది స్థాయి సిబ్బందితో కూడా జోనల్ కమిషనర్ రవికిరణ్ సమావేశమయ్యారు. ఈ సమావేశంలో అక్రమ నిర్మాణాలపై అధికంగా ఫిర్యాదులు వస్తున్నట్లు అధికారులు గుర్తించారు. డీసీ నిర్లక్ష్యం కారణంగానే ఈ విమర్శలు వస్తున్నట్లు గుర్తించారు. ప్రజా వాణిలో వచ్చిన ఫిర్యాదులపై కూడా సుదీర్ఘంగా చర్చించారు. ఈ సమావేశం జరిగిన రెండు రోజులకే బేగంపేట్ సర్కిల్ ఉప కమిషనర్ సమ్మయ్య బదిలీ కావడం చర్చాంనీయాశమైంది.

## మహనీయుల స్ఫూర్తి ప్రజలకు చేరేలా కృషి చేయాలి



నూతన కమిటీ సభ్యులను అభినందిస్తున్న సికింద్రాబాద్ ఎమ్మెల్యే పద్మారావుగౌడ్

సికింద్రాబాద్, ఏప్రిల్1 : సీతాఫలమండిలో డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్, బాబూ జగ్జీవన్‌రామ్‌ల కొత్త విగ్రహాలను ఏర్పాటు చేస్తున్నామని, వివిధ సంస్థలు సద్వినియోగం చేసుకొని మహనీయుల స్ఫూర్తి ప్రజలకు చేరేలా కృషి చేయాలని సికింద్రాబాద్ శాసనసభ్యులు, మాజీ డిప్యూటీ స్పీకర్ తీగుళ్ళ పద్మారావు గౌడ్ అన్నారు. సీతాఫలమండి ఎస్సీ, ఎస్టీ సంక్షేమ సంఘం నూతన అధ్యక్షునిగా ఎన్నికైన సీనియర్ నాయకుడు గరికపాటి చంద్రశేఖర్ నేతృత్వంలోని కొత్త కమిటీ ప్రతినిధులు పద్మారావు గౌడ్‌ను ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. వారిని ఈ సందర్భంగా పద్మారావు గౌడ్ అభినందించారు. అణగారిన వర్గాల సంక్షేమానికి తాము కట్టుబడి ఉన్నామని, తమ ప్రయత్నాలు అందరికీ చేర్చడంలో సహకరించాలని ఈ సందర్భంగా కోరారు. చంద్రశేఖర్ నేతృత్వంలోని కొత్త కమిటీ పేదల సంక్షేమానికి కృషి చేయాలని ఈ సందర్భంగా సూచించారు. ఈ కార్యక్రమంలో నేతలు గడ్డం ప్రసాద్, చలపతి, గిరి, కృష్ణ, లలిత, రాజేశ్వర్ రావు, గోవర్ధన్, విద్య తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ ఉద్యమకారుల పోస్టర్ ఆవిష్కరణ



తెలంగాణ ఉద్యమకారుల ఫోరం ఆధ్వర్యంలో నిర్వహించే ప్లీనరీ పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న సికింద్రాబాద్ ఎమ్మెల్యే పద్మారావుగౌడ్ తదితరులు

సికింద్రాబాద్, ఏప్రిల్ 1 : తెలంగాణ ఉద్యమకారులకు తాము అండగా నిలుస్తామని ఉద్యమ నాయకుడిగా తనకు పూర్తి అవగాహన ఉందని సికింద్రాబాద్ శాసనసభ్యులు, మాజీ డిప్యూటీ స్పీకర్ తీగుళ్ల పద్మారావు గౌడ్ అన్నారు. తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ చీమ శ్రీనివాస్ ఆదేశానుసారం కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఎన్నికల మ్యానిఫెస్టోలో పొందుపరిచిన అంశం ఉద్యమకారులకు 250 గజాల స్థలం 25 వేల పెన్షన్స్ సౌకర్యం తోపాటు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలనే డిమాండుతో ఏప్రిల్ 21న జరగబోయే ప్లీనరీ సమావేశానికి సంబంధించిన పోస్టర్ రిలీజ్ కార్యక్రమం మంగళవారం ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షుడు మల్లూరి అనిల్ కుమార్ ఆధ్వర్యంలో సీ తాఫల్ మండిలో జరిగింది. ఈ కార్యక్రమంలో పద్మారావు గౌడ్ ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఫోరం రాష్ట్ర కమిటీ సభ్యులు జానకి రెడ్డి, రాంబాబు దయానంద్ గంగపుత్ర , జగన్ యాదవ్ ఆర్కే భూపాల్, లక్ష్మణ్, నరసింహాచారి, అమర్, సత్తన్న, నాగరాజు, శివనేత, రాజేశ్, లలిత, సరోజిని పాల్గొన్నారు..

## అణగారిన వర్గాల హక్కుల కోసం కృషి చేయాలి

బొల్లారం, ఏప్రిల్ 1: అణగారిన అట్టడుగు వర్గాల హక్కుల కోసం జాతీయ మానవ హక్కుల సామాజిక న్యాయ ప్రతినిధులు కృషి చేయాలని కంటోన్మెంట్ బోర్డ్ మాజీ ఉపాధ్యక్షుడు జంపన ప్రతాప్ అన్నారు. కంటోన్మెంట్ ఒకటో వార్డు న్యూ బోయిన్పల్లి లో తెలంగాణ జాతీయ మానవ హక్కులు, సామాజిక న్యాయ కార్యాలయాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కంటోన్మెంట్ బోర్డ్ మాజీ ఉపాధ్యక్షుడు జంపన్న ప్రతాప్ హాజరయ్యారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అణగారిన వర్గాల హక్కుల పోరాటానికై సంఘం ప్రతినిధులు కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వైస్ చైర్మన్ ఎన్.అశోక్ కుమార్, పిట్ల నాగేశ్, అరుణ్ యాదవ్ ప్రభు గుప్తా, కొండల్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.



న్యూ బోయిన్పల్లిలో కార్యాలయాన్ని ప్రారంభిస్తున్న బోర్డ్ మాజీ ఉపాధ్యక్షుడు జంపన్న ప్రతాప్, రాష్ట్ర వైస్ చైర్మన్ అశోక్‌కుమార్

## 6 నుంచి సామాజిక న్యాయ సాధన క్యాంపెయిన్




సమావేశంలో మాట్లాడుతున్న సీఐటీయూ రాష్ట్ర కార్యదర్శి పాలడుగు భాస్కర్

చిక్కడపల్లి ఏప్రిల్ 1: సీఐటీయూ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో 6 నుంచి 14 వరకు సామాజిక న్యాయ సాధన క్యాంపెయిన్‌ను నిర్వహిస్తున్నట్లు సీఐటీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాలడుగు భాస్కర్ అన్నారు. మంగళవారం ఆయన సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ.. సీఐటీయూ అనుబంధ సంఘాలన్నీ ఈ క్యాంపెయిన్‌లో భాగస్వాములు కావాలని, రాష్ట్ర కార్యవర్గంలో సామాజిక న్యాయ సాధన క్యాంపెయిన్ విజయవంతం చేయాలని కోరారు. ఈ సందర్భంగా మండల కేంద్రాలలో సమకాలీన పరిస్థితుల్లో భారత రాజ్యాంగం అంబేద్కర్ కార్మిక వర్గ కర్తవ్యం అనే అంశంపై సదస్సులు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఏప్రిల్ 6న కార్మిక ఉద్యమ నేత సీఐటీయూ వ్యవస్థాపక అధ్యక్షుడు బీటీ రణదేవ్ వర్ధంతి, 10న శ్రామిక మహిళా సమస్యలపై అలుపెరుగని పోరాటాలు చేసిన ఉద్యమ నేత విమల రణదేవ్ జయంతి, 11 న జ్యోతిరావు పూలే జయంతి, 14 న రాజ్యాంగ నిర్మాత డాక్టర్ అంబేద్కర్ జయంతి కార్యక్రమాలను రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహించాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు ఎస్వీ రమ, నాయకులు వీఎస్ రావు, కూరపాటి రమేశ్, సోమన్న, సుధాకర్, సునీత తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా జాతీయపతాక ఆవిర్భా వ దినోత్సవం



పురస్కారాలు అందజేసిన ట్రస్ట్ వ్యవస్థాపక అధ్యక్షురాలు జగదాంబ

ముషీరాబాద్, ఏప్రిల్ 1: పింగళి వెంకయ్య చారిటబుల్ ట్రస్ట్, స్మారక సంస్థ సంయుక్త ఆధ్వర్యంలో మంగళవారం జాతీయ పతాక ఆవిర్భావ దినోత్సవ మహా సభ వేడుకలు ఘనంగా జరిగాయి. ట్రస్ట్ వ్యవస్థాపక అధ్యక్షురాలు జగదాంబ, పింగళి వెంకయ్య స్మారక సంస్థ చైర్ పర్సన్ రామారావుల చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా విద్యార్థిని, విద్యార్థుల దేశభక్తి గేయాలు సంస్కృతి కార్యక్రమాలు నిర్వహించారు. దేశభక్తిని పెంపొందించే పలు కార్యక్రమాలు ఆహూతులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో అరవింద్ కుమార్ యాదవ్, జిఎస్ కేశవ్, బీజేపీ తెలంగాణ స్టేట్ కౌన్సిల్ మెంబర్ రొయ్యూరి శేష సాయి, లయన్స్ క్లబ్ మెంబర్ మిలియన్ బాబూరావు తదితరులు పాల్గొన్నారు. ఈ వ్యాసరచన పోటీలలో గెలుపొందిన వారికి బహుమతులను అందజేశారు.

## మల్లికార్జునస్వామి ఆలయంలో బోనాల సమర్పణ



మల్లికార్జునస్వామి ఆలయంలో పూజల్లో పాల్గొన్న బీఆర్‌ఎస్ నాయకులు

బన్సీలాల్ పేట్, ఏప్రిల్ 1 : భోలక్ పూర్‌లోని శ్రీ భ్రమరాంబిక మల్లికార్జున స్వామి ఆలయంలో మంగళవారం స్వామి వారి కల్యాణం, 51 కలశాలతో అభిషేకం, ఎల్లమ్మ బోనం సమర్పణ జరిగింది. ఈ సందర్భంగా వందలాది మంది భక్తులకు అన్నదానం చేశారు. ఆలయ ఈవో జ్యోతి పర్యవేక్షణలో జరిగిన ఈ ఉత్సవాలలో లష్కర్ జిల్లా సాధన సమితి అధ్యక్షుడు జి. పవన్‌కుమార్‌గౌడ్, మాజీ కార్పొరేటర్ ఏసూరి సావిత్రి, బీఆర్‌ఎస్. డివిజన్ అధ్యక్షుడు వెంకటేషన్‌రాజు, ఏ మహేశ్, ఆలయకమిటీ మాజీ చైర్మన్ జి.శ్రీరాములు, సభ్యులు నాగలక్ష్మి, వెంకటబాబు, లక్ష్మీనారాయణ, లక్ష్మి పాల్గొన్నారు.

## శ్రీరామనవమి శోభాయాత్ర పోస్టర్ ఆవిష్కరణ

అంబర్ పేట : ఏప్రిల్ 6న జరిగే శ్రీరామనవమి శోభాయాత్రలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనాలని అంబర్‌పేట అసెంబ్లీ శ్రీరామనవమి ఉత్సవ సమితి కన్వీనర్ డా.ఎన్. గౌతమ్ రావు పేర్కొన్నారు. డీడీ కాలనీలోని అహోబిల మఠం వద్ద శోభాయాత్రకు సంబంధించిన పోస్టర్‌ను విడుదల చేశారు. గౌతమ్ రావు మాట్లాడుతూ.. మన చరిత్రలో శ్రీరామనవమికి ఘనత ఉందన్నారు. హిందువులు భారీసంఖ్యలో హాజరై జయప్రదం చెయ్యాలని గౌతమ్ రావు కోరారు. కార్యక్రమంలో కార్పొరేటర్ ఉమారమేశ్ యాదవ్, నాయకులు అజయ్, కృష్ణగౌడ్, శ్యామ్ రాజ్, రమేశ్‌యాదవ్, బుచ్చిరెడ్డి, జగన్, రామ్ రెడ్డి, దత్తు, అచ్చిని రమేశ్, గోవర్ధన్ రెడ్డి, అడపా చంద్రమౌళి పాల్గొన్నారు.

## వ్యక్తి అదృశ్యం

బొల్లారం, ఏప్రిల్ 1: మానసిక స్థితి సరిగా లేని ఓ వ్యక్తి ఇంటి నుంచి బయటకు వెళ్లి అదృశ్యమైన ఘటన బోయిన్ పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది . ఎస్సై శివ శంకర్ తెలిపిన వివరాల ప్రకారం .. ఓల్డ్ బోయినపల్లి లోని జామైమసీద్ వద్ద నివాసము ఒటున్న మోహద్ అబ్దుల్ రషీద్ (50) కొంతకాలంగా అనారోగ్యంతో బాధ పడుతూ మానసిక స్థితి బాగాలేదు. అయితే గత నెల 31న ఇంట్లోంచి బయటకు వెళ్లి తిరిగిరాలేదు. మంగళవారం ఉదయం వరకు ఇంటికి తిరిగి రాకపోవడంతో కు టుంబ సభ్యులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీంతో కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

## కేంద్రం బీసీ బిల్లును ఆమోదించకుంటే ఉద్యమం



వడ్డెర సంక్షేమ సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్

కాచిగూడ, ఏప్రిల్ 1: కేంద్ర ప్రభుత్వం పార్లమెంట్ సమావేశాల్లో 42 శాతం బీసీ బిల్లును ఆమోదించకపోతే తెలంగాణ ఉద్యమ తరహాలో బీసీ ఉద్యమాన్ని ఉధృతం చేయనున్నట్లు అఖిల భారత వడ్డెర సంక్షేమ సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి గుంజ శ్రీనివాస్ హెచ్చరించారు. మంగళవారం కాచిగూడలో ఆయన మాట్లాడుతూ.. అగ్రవర్ణాలకు 10 శాతం కల్పించిన కేంద్ర ప్రభుత్వం అదే తరహాలో తెలంగాణ ప్రభుత్వం బీసీలకు కల్పించిన 42 శాతం రిజర్వేషన్లకు చట్టబద్ధత కల్పించేందుకు రాజ్యాంగ సవరణ చేయాలని డిమాండ్ చేశారు. సీఎం రేవంత్ రెడ్డి ప్రత్యేక చొరవతో శాసనసభ చేసిన తీర్మానాన్ని ఆమోదించాల్సిన బాధ్యత రాష్ట్ర బీజేపీ మంత్రులు, పార్లమెంట్ సభ్యులు, నాయకులదేనని హెచ్చరించారు. కేంద్ర బీసీ రిజర్వేషన్ల బిల్లును 9వ షెడ్యూల్లో తక్షణమే చేర్చాలని డిమాండ్ చేశారు. బీజేపీ రాష్ట్రంలో బీసీ బిల్లుకు మద్దతు ఇవ్వగా, ముస్లిం రిజర్వేషన్ల సాకుతో కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ద్వంద వైఖరి అవలంబిస్తుందని ధ్వజమెత్తారు. దీన్ని అడ్డుకోవాల్సిన బాధ్యత కేంద్ర మంత్రులు కిషన్‌రెడ్డి, బండి సంజయ్, ఆరుగురు పార్లమెంట్ సభ్యులదేనని హెచ్చరించారు.

## సమస్యలు పరిష్కరించడంలో బీఆర్‌ఎస్ శ్రేణులు ముందుండాలి



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే ముఠా గోపాల్

చిక్కడపల్లి, ఏప్రిల్ 1: ప్రజా సమస్యలను పరిష్కరించడంలో బీఆర్‌ఎస్ నాయకులు, కార్యకర్తలు ముందుండాలని ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠా గోపాల్ అన్నారు. మంగళవారం సాయంత్రం గాంధీనగర్‌లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన బీఆర్‌ఎస్ పార్టీ డివిజన్ అధ్యక్షులు, ముఖ్య నాయకుల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా సమావేశంలో ఈ 27న వరంగల్‌లో నిర్వహించబోయే పార్టీ ప్లీనరీ గురించి సదస్సు గురించి చర్చించారు. సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ప్రజా సమస్యలను పరిష్కరించడంలో ప్రజల్లో పార్టీపట్ల మరింత నమ్మకం పెరిగే విధంగా నాయకులు, కార్యకర్తలు ప్రజా సమస్యల పరిష్కారం పై ముందుండాలని సూచించారు. 27న జరిగే బీఆర్‌ఎస్ పార్టీ ప్లీనరీ సమావేశం విజయవంతం చేయడానికి అన్ని విధాలా కృషి చేయాలని అన్నారు. హైదరాబాద్ జిల్లాలో ఎన్నికల కోడ్ అమల్లో ఉన్నందున ఆ కోడు నియమ నిబంధనలు అనుసరించి పార్టీ నాయకులు కార్యకర్తలు పనిచేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో గాంధీనగర్, రాంనగర్, కవాడిగూడ ముషీరాబాద్ బోలాపూర్, అడిక్మెంట్ డివిజన్ల పార్టీ అధ్యక్షుడు రాకేశ్ కుమార్, శంకర్ ముదిరాజ్, వల్లాల శ్యామ్ యాదవ్, వై శ్రీనివాస్, శ్రీనివాస్ రెడ్డి, పార్టీ సీనియర్ నాయకులు ముఠా నరేశ్, ఎర్రం శ్రీనివాస్ గుప్తా, ముచ్చకుర్తి ప్రభాకర్, దామోదర్‌రెడ్డి, సురేందర్ పాల్గొన్నారు.

## 'గుణమికా దీధితి' గ్రంథావిష్కరణ




గ్రంథాన్ని ఆవిష్కరిస్తున్న సంస్కృత అకాడమీ డైరెక్టర్ పెన్నా మధుసూదన్

ముషీరాబాద్, ఏప్రిల్ 1: నోరి నరసింహ శాస్త్రి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో మంగళవారం చిక్కడపల్లి త్యాగరాయగాన సభలో శ్రీ 'గుణమికదీధితి, శ్రీ నవదుర్గ మహా విద్యా పంచశతి' గ్రంథాల ఆవిష్కరణ జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా సంస్కృత అకాడమీ డైరెక్టర్ పెన్నా మధుసూదన్ పాల్గొని డాక్టర్ వారణాసి వెంకటేశ్వర్లు రాసిన 'శ్రీ గుణమికాదీధితి, శ్రీ నవదుర్గ మహా విద్యా పంచశతి' గ్రంథాలను ఆవిష్కరించారు. అదేవిధంగా నూరి శివసేనాని రచించిన 'సౌభాగ్య భాస్కర కశ్మలమ్' గ్రంథాన్ని ఆవిష్కరించారు. నోరి నరసింహ శాస్త్రి చారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షుడు నోరి సుబ్రహ్మణ్య శాస్త్రి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో జగద్గురు శ్రీ గంభీరానంద భారతి స్వామి, పర శివానంద భారతి స్వామి, హంస శివానంద భారతి స్వామి, శ్రీ కల్యాణ నంద భారతి స్వామి, అక్కిరాజు సుందర రామకృష్ణ, నోరి శివసేనాని, నోరి శివకుమార్, నోరి కల్యాణ సుందర్, వెంకటరాయ శర్మ తదితరులు పాల్గొన్నారు.

## బీసీ బిల్లుకు మద్దతుగా చలో ఢిల్లీ..

కాచిగూడ, ఏప్రిల్ 1: తెలంగాణ ప్రభుత్వం ఆమోదించిన 42 శాతం బీసీ రిజర్వేషన్లను పార్లమెంట్‌లో ప్రవేశపెట్టి ఆమోదించాలని కోరుతూ.. చలో ఢిల్లీ కార్యక్రమానికి మంగళవారం సాయంత్రం రాష్ట్ర మంత్రులు పొన్నం ప్రభాకర్, కొండ సురేఖ, ఎమ్మెల్యేలు శ్రీహరి, ఐలయ్య, శంకర్ ప్రకాశ్ గౌడ్‌తో బీసీ సంక్షేమ సంఘం జాతీయ కన్వీనర్ గుజ్జ కృష్ణ, రఘుపతి బయలుదేరారు. మంత్రులు మాట్లాడుతూ.. ప్రతిష్టాత్మకమైన రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీలో ఆమోదించిన బీసీ రిజర్వేషన్ల బిల్లును పార్లమెంట్ సమావేశాల్లో కేంద్ర ప్రభుత్వం ఆమోదించి చట్టబద్ధత కల్పించాలని డిమాండ్ చేశారు.



ఢిల్లీకి బయలు దేరుతున్న రాష్ట్ర మంత్రులు పొన్నం ప్రభాకర్, కొండ సురేఖ, ఎమ్మెల్యేలు శ్రీహరి, ఐలయ్య, శంకర్, ప్రకాశ్‌గౌడ్ తదితరులు

## రంజాన్ శుభాకాంక్షలు



రంజాన్ పండుగను పురస్కరించుకొని రాష్ట్ర బేవరేజెస్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ గజ్జెల నాగేశ్ రసూల్ పురా మైనార్టీ నాయకుడు మహమ్మద్ యాసిన్‌కు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా గజ్జల నాగేశ్ మాట్లాడుతూ.. తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ హయంలో ముస్లింలు అత్యంత పవిత్రంగా భావించే రంజాన్ పండుగకు తోఫాలు అందించి అత్యంత ప్రాధాన్యత ఇచ్చారని గుర్తు చేశారు.

– బొల్లారం, ఏప్రిల్ 1

## యువకుడు అదృశ్యం



హరీశ్

జవహర్‌నగర్, ఏప్రిల్1: ఇంటర్వ్యూ కోసమని ఇంటి నుంచి బయటకు వెళ్లిన యువకుడు అదృశ్యమయ్యాడు. ఈ ఘటన జవహర్‌నగర్ పోలీస్ స్టేషన్ పరిధి దమ్మాయిగూడలో చోటు చేసుకుంది. ఎస్‌హెచ్‌వో సైదయ్య కథనం ప్రకారం.. దమ్మాయిగూడ ప్రాంతంలోని భవనీనగర్‌లో శివరాత్రి జ్యోతి, భర్త వెంకటేశ్వర్లు, ఇద్దరు కుమారులతో కలిసి నివసిస్తున్నారు. వ్యవసాయ పనుల నిమిత్తం తల్లిదండ్రులు స్వగ్రామం జనగామ జిల్లా కిలాషాపూర్ గ్రామంలో ఉంటున్నారు. శివరాత్రి హరీశ్ (26) తన అన్న వద్ద ఉంటూ ఉద్యోగ అన్వేషణలో ఉన్నాడు. మార్చి 31 ఇంటర్వ్యూ ఉందని చెప్పి ఇంటి నుంచి బయటకు వెళ్లి తిరిగి వచ్చాడు. ఈ క్రమంలో సోమవారం సాయంత్రం మిత్రుడు రాకేష్ వాహనంపై బయటకు వెళ్ళిన హరీశ్ ఇంత వరకు తిరిగిరాలేదు. దీంతో అతని ఆచూకీ కోసం వెతికినా సమాచారం లభించలేదు. ఈ మేరకు కుటుంబ సభ్యులు జవహర్‌నగర్ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

**IN THE COURT OF THE HON 'BLE III ADDITIONAL JUNIOR CIVIL JUDGE – CUM - X ADDITIONAL MAGISTRATE OF FIRST CLASS AT : MEDCHAL ATHEVELLY**

**O.S.No.265 OF 2023**

BETWEEN:
V. Vishnuvardhan and others …Plaintiffs
AND
Kalali Harishanker Goud and others …Defendants.

To
**Defendant No.1:**Kalali Harishanker Goud S/o. Venka Goud, Aged 57 Years, Occ: Business, R/o. H.No. 4-7-63, APSEB Colony, Sangareddy District, Telangana State.
**Defendant No-2:** K. Venkatesh S/o. Late Kuppu Swamy, Aged 65 Years, Occ: Business, R/o. H.No. 12-11-1125, Warasiguda, Secunderabad, T.S.
**Defendant No.4:**Smt. Chukka Padmavathi W/o. Balraj Goud, Aged 57 Years, Occ: Business, R/o.B-64, Durgabai Deshmukh Colony, Hyderabad- 67.

Please take notice that the Plaintiff has filed above suit for Declaration and Perpetual Injunction against Defendants. The Defendants No. 1,2 and 4 in the above suit several times summons were issued and deliberately avoiding, thereafter the Hon 'ble Court has ordered to substitute the services in the News Paper. Now the matter stands posted on 01-05-2025 at 10.30 A.M. for your appearance either in person or through advocate, failing which the matter would be decided as per law.

(BY ORDER OF THE COURT)
**Sd/- K.S. KUMAR, JITHENDER**
ADVOCATES
Office: H.No. 10-1-626/A, Ground Floor, East Marredpally, Secunderabad-500026.
Cell: 9966971155